# మౌలిక వసతులు కల్పిస్తాం:ఎమ్మెల్యే



మచ్చ బొల్లారం డివిజన్ మల్లికార్జున్‌నగర్ కాలనీలో అధికారులతో కలిసి పర్యటిస్తూ సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి, మార్చి 11:** ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం మచ్చ బొల్లారం డివిజన్ మల్లికార్జున్‌నగర్ కాలనీలో అధికారులతో కలిసి ఎమ్మెల్యే పాదయాత్రచేసి సమస్యలు తెలుసుకున్నారు. బోయిన్‌పల్లి క్యాంప్ కార్యాలయంలో మల్కాజిగిరి డివిజన్ సత్తిరెడ్డి నగర్‌కు చెందిన మంగమ్మ చికిత్స కోసం రూ.1 లక్ష సీఎం రిలీఫ్ ఫండ్ పత్రాలను వారి బంధువులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ డ్రైనేజీ ఔట్‌లేట్‌తో పాటు బహుల అంతస్తులకు అనుమతులు ఎలా మంజూరు చేస్తారని అధికారులను ప్రశ్నించారు. కాలనీల్లో సీసీ రోడ్లు, ఆధునిక డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు వేయిస్తామని అన్నారు. అధికారులతో సర్వే చేయించి నివేదికలు ప్రభుత్వానికి అందజేస్తామని, నిధులు మంజూరైన వెంటనే అభివృద్ధిపనులను ప్రారంభిస్తామని అన్నారు.

కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డీజీఎం భాస్కర్, మేనేజర్ మల్లికార్జున్, వర్క్ ఇన్‌స్పెక్టర్ విఘ్నేష్, అశ్విన్, నిఖిల్, సన్ని, ప్రమోద్, సంజీవ, మహేశ్వరి, అరుణ్, వెంకటేష్‌యాదవ్, పరమేశ్, శోభన్, సందీప్, వెంకట్, మల్లేశ్‌యాదవ్, సతీష్, రమేశ్ చారి, హనుమాన్ చారి, నామ్‌దేవ్, జావేద్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులకు మేయర్ శంకుస్థాపన



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మేయర్ బుచ్చిరెడ్డి

**బోడుప్పల్, మార్చి11:**బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు మేయర్ బుచ్చిరెడ్డి తెలిపారు. నగర పరిధిలోని 15వ డివిజన్ లక్ష్మారెడ్డి, టెలిఫోన్ కాలనీ ప్రధాన రహదారి మీదుగా రూ.54లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డు పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం 3వ డివిజన్ చెంగిచర్లలో 9లక్షలతో నిర్మించిన భూగర్భ డ్రైనేజీ పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ చందర్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు రంగబ్రహ్మన్నగౌడ్, నాయకులు రవిగౌడ్, కిశోర్‌గౌడ్, రేణుకరవికుమార్,రాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# కీసరగుట్ట బ్రహ్మోత్సవాలు ముగింపు



కీసరగుట్టలోని యాగశాలలో పూర్ణాహుతిలో పాల్గొన్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, వేదపండితులు తదితరులు

**పూర్ణాహుతి వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, భక్తులు**

**కీసర, మార్చి 11:** కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో మహాశివ రాత్రి జాతర బ్రహ్మోత్సవాలు సోమవారంతో ముగిశాయి. గర్భగుడిలో స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, సామూహిక అభిషేకాలు, రుద్రస్వాహాకార హోమం, క్షేత్ర దిబ్బలి, పూర్ణాహుతి, వేద ఆశీర్వచనం పండితసన్మానం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం యాగశాల్లో నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమంలో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ, ఆలయ కార్యనిర్వాహణాధికారి నరేందర్, వేదపండితులు పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ఆయన ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఎమ్మెల్యేను ఆలయ చైర్మన్ ఘనంగా సత్కరించి వేదపండితుల చేత ఆశీర్వచనం చేశారు.

కీసరగుట్ట ఆలయం తరుపున కలెక్టర్ గౌతమ్‌కుమార్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి, జిల్లా యంత్రాంగానికి, మండలంలోని ప్రజా ప్రతినిధులను బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## రంజాన్‌ను శాంతియుతంగా జరుపుకోవాలి

**మల్లాపూర్, మార్చి 11:** రంజాన్ పండుగను ముస్లింలు శాంతియుతంగా జరుపుకోవాలని కార్పొరేటర్ జె. ప్రభుదాస్ సూచించారు. కుషాయిగూడ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ భారత్ ఫంక్షన్ హాల్లో ముస్లిం మత పెద్దలతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలోఎస్సైలు వెంకన్న, షఫీ, మత పెద్దలు, డివిజన్ మైనార్టీ అధ్యక్షుడు అలీమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## 22 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్‌సీ హర్షణీయం

మేడ్చల్, మార్చి 11 : రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు 22 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్‌సీ ప్రకటించిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులకు మేడ్చల్ ఆర్టీసీ డిపో వద్ద చిత్ర పటాలకు కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులకు మెరుగైన పీఆర్‌సీ ఇవ్వడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేశ్ యాదవ్, నాయకులు సుధీర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమానికి చేయూతనందిస్తా..

**పలు కాలనీల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే 'బండారి' శంకుస్థాపన**



నాచారంలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

**ఉప్పల్, మార్చి 11:** నియోజకవర్గ సంక్షేమానికిచేయూతనందిస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కాలనీల్లో అభివృద్ధి పనుల కోసం నిధులు తీసుకువస్తామన్నారు. నాచారం డివిజన్‌లోని పలు ప్రాంతా ల్లో అభివృద్ధి పనులను సోమవారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్‌లో కోటి 14 లక్షల రూపాయలతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశామని తెలిపారు. నాచారం వార్డు కార్యాలయంపై అంతస్తు నిర్మాణం రూ.54లక్షలతో పనులు, భూగర్భ డ్రైనేజీ పనులను రూ.60లక్షలతో పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి జీఎం సంతోష్‌కుమార్, డీజీఎం సతీష్, కాప్రా సర్కిల్ ఈఈ హరిలాల్, డీఈ రూప, ఏఈ లింగారావు, నేత లు సాయిజెన్ శేఖర్, మల్లికార్జున్‌గౌడ్, ముత్యంరెడ్డి, అంజి, శ్రీనివాస్‌రెడ్డి, భూ పాల్‌రెడ్డి, విఠల్‌యాదవ్, రమేశ్‌గౌడ్, బుచ్చ న్న, యాదగిరి, రాంచందర్ పాల్గొన్నారు.

**కళ్యాణలక్ష్మి చెక్కులుపంపిణీ**

ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా తగిన చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో 134 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను సోమవారం ఆయన పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే, కార్పొరేటర్లు హాజరయ్యారు. కార్యక్రమంలో తహసీల్దార్ వాణిరెడ్డి, కార్పొరేటర్లు గీతాప్రవీణ్ ముదిరాజ్, శాంతిసాయిజెన్ శేఖర్,దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్, చేతన హరీశ్, శ్రీవాణి, నేతలు పాల్గొన్నారు.

**పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి**

**చర్లపల్లి :** పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఈసీనగర్‌లో జిల్లా వైద్యాధికారి రఘునందన్, స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవితో కలిసి బస్తీ దవాఖానను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని కుషాయిగూడలో వంద పడుకల వైద్యశాల ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలోబీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## 'ఎస్‌బీఐ' ఎదుట సీపీఎం ఆందోళన

**మేడ్చల్/రామంతాపూర్,మార్చి 11:** సుప్రీం కోర్టు ఆదేశాలను ధిక్కరించిన ఎస్‌బీఐ చైర్మన్‌ను అరెస్టు చేయాలని కోరుతూ సీపీఎం నాయకులు సోమవారం రామంతాపూర్,మేడ్చల్ ఎస్‌బీఐ బ్యాంక్‌ల ఎదుట ఆందోళన చేపట్టారు. ఎలక్టోరల్ బాండ్లపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ధిక్కరించడం దారుణమన్నారు. ఎన్నికల బాండ్లలో పెద్ద అవినీతి చోటు చేసుకుందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీపీఎం నాయకులు నర్సింగ్ రావు, శ్రీనివాస్,వినోద, ఎండీ గౌస్,భీష్మాచారి,ఆర్. కుమారస్వామి, పెద్ద స్వామి,టి. రమేశ్, యాదగిరి,హిమాం తదితరులు పాల్గొన్నారు.



రామంతాపూర్ ఎస్‌బీఐ ఎదుట ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులు

## నేడు ఎమ్మెల్యే మల్లారెడ్డి రాక

**మేడ్చల్ రూరల్, మార్చి 11:** మేడ్చల్ మండలంలోని డబిల్‌పూర్ గ్రామంలో మంగళవారం హరిజన భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మల్లారెడ్డి శంకుస్థాపన చేయనున్నారని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్ ఓ ప్రకటనలో పేర్కొన్నాడు. ఉదయం 9.30 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి మండల బీఆర్‌ఎస్ నాయకులు, విచ్చేసి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చర్యలు

**చర్లపల్లి,మార్చి11:** ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్త అంజిరెడ్డి ఆధ్వర్యంలో వివిధ పార్టీల నాయకులకు ఇన్‌చార్జి పరమేశ్వర్‌రెడ్డి, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ శ్రీదేవి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ధన్‌పాల్‌రెడ్డి, రాఘవరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సంఘటితంగా ఉద్యమిస్తేనే.. మహిళలకు స్వేచ్ఛ

జవహర్‌నగర్, మార్చి 11: సంఘటితంగా ఉద్యమిస్తేనే మహిళలకు స్వేచ్ఛ లభిస్తుందని సీపీఐఎంఎల్ మాస్ లైన్ సెంట్రల్ కమిటీ సభ్యురాలు కామ్రేడ్ రమా పిలుపునిచ్చారు. జవహర్‌నగర్‌లోని ప్రగతినగర్‌లో ప్రగతిశీల మహిళా సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు లక్ష్మీబాయి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కామ్రేడ్ రమా హాజరై మాట్లాడుతూ మత విద్వేశాలు రెచ్చగొడుతూ అయోధ్య రామమందిర నిర్మాణం అంటూ రాముడిపై రాజకీయం చేయడం తగదని, రానున్న రోజుల్లో బీజేపీకి ప్రజలు తగినగుణపాఠం చెబుతారని అన్నారు.



మాట్లాడుతున్న సీపీఐఎంఎల్ మాస్ లైన్ సెంట్రల్ కమిటీ సభ్యురాలు కామ్రేడ్ రమా

## అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయండి..

కొండాపూర్, మార్చి 11 : అభివృద్ధి పను ల్లో నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి అన్నారు. సోమవారం ఆమె.. డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ ఎన్‌క్లేవ్‌లో కొనసాగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ మంజులరెడ్డి

# మేడ్చల్‌లో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలి



కలెక్టరేట్‌లో అధికారులకు వినతిపత్రాన్ని అందజేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 11: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మేడ్చల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు గురించి మాట్లాడకపోవడం దుర్మార్గమని, వెంటనే మేడ్చల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఎస్ఎస్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో డిగ్రీ కళాశాల మేడ్చల్‌లో ఏర్పాటు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో మేడ్చల్ మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని 2007 నుంచి పోరాటం చేస్తున్నామని, ఇప్పటి వరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయకపోవడం దారుణమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందని దాన్ని నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు కిరణ్‌కుమార్, మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం



సీసీ కెమెరాల ఏర్పాటు పనులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ పావనీ జంగయ్య యాదవ్

**ఘట్‌కేసర్,మార్చి11:** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం అని మున్సిపాలిటీ చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్ అన్నారు.సోమవారం ఘట్‌కేసర్‌లోని వీకర్‌సెక్షన్ కాలనిలో మున్సిపాలిటీ నిధులు రూ.20లక్షలతో 80 సీసీ కెమరాలను ఏర్పాటుకు అధికారులు,ప్రజా ప్రతినిధులు,పోలీసులతో కలిసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో కమిషనర్ ఎండీ సాబేర్‌అలీ,కౌన్సిలర్లు,సీఐ సైదులు, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,నాయకులు, ప్రజలు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పండుగలను మత సామరస్యంతో జరుపుకోవాలి



శాంతి సమావేశంలో మాట్లాడుతున్న సీఐ సత్యనారాయణ

మేడ్చల్, మార్చి 11: ప్రజలు పండుగలను మత సామరస్యంతో జరుపుకోవాలని మేడ్చల్ సీఐ సత్యనారాయణ సూచించారు. సోమవారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మత పెద్దలతో శాంతి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్, శ్రీరామనవమి, హోలీ పండుగల సందర్భం గా ప్రజలుసామరస్యంగావ్యవహరించాలన్నారు. అందరూ సహోదరభావంతో పండుగలను జరుపుకుంటే ఇబ్బందులు తలెత్తవని సూచించారు. ఎవరైనా చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన హెచ్చరించారు.

## గంజాయి పట్టివేత

**ముగ్గురు అరెస్టు**

కొండాపూర్, మార్చి 11: మాదాపూర్ పోలీసులు, ఎస్‌ఓటీ బృందాలు నిర్వహించిన తనిఖీల్లో గంజాయి పట్టుబడింది. పోలీసులు కథనం ప్రకారం... ఎస్‌బీఐ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కైత్లాపూర్ సిగ్నల్ సమీపంలోని అల్లాపూర్ వీవీనగర్‌లో తనిఖీలు చేపట్టగా ఒడిశాకు చెందిన గగన్ కుమార్ బెహరా నుంచి 1.9కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని అదుపులోకి తీసుకున్నారు. దీంతో పాటుగా సిద్ధిక్‌నగర్‌లో నిర్వహించిన తనిఖీలో కుషాల్ ప్రధాన్, మితున్ థాయ్‌ల నుంచి 1.5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.అదుపులోకి తీసుకున్న ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు మాదాపూర్ పోలీసులు తెలిపారు.

## దొంగల ముఠాకు నాలుగేండ్ల జైలు

మేడ్చల్, మార్చి 11: దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగల ముఠాకు మేడ్చల్ అసిస్టెంట్ సేషన్స్ కోర్టు న్యాయమూర్తి నాలుగేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కృష్ణమూర్తి తెలిపిన ప్రకారం..మహారాష్ట్రకు చెందిన జీత్‌రాజ్ పాల్‌సింగ్, అమర్‌సింగ్, జగ్గార్ తాక్, లక్కిసింగ్, గబ్బర్ సింగ్ టాక్, నిశాంత్ ఆ రాష్ట్ర పరిధిలో జరిగిన 150 దొంగతనాల్లో నిందితులుగా ఉన్నారు. జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ పాడుపడిన ఇంట్లో మారణాయుధాలతో నివాసం ఉంటూ దొంగతనాలకు పాల్పడుతున్నారు. గత ఏడాది ఏప్రిల్ సమాచారం అందుకున్న పోలీసులు వారిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు పంపారు. న్యాయమూర్తి రమేశ్ వారికి నాలుగేళ్ల జైలు శిక్ష విధిసూ తీర్పు చెప్పారు.

## ఇద్దరు మహిళలు అదృశ్యం

మేడ్చల్,మార్చి 11: ఇద్దరు మహిళలుఅదృశ్యమయ్యారు.సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం నాచారం గ్రామానికి చెందిన ఎర్రబోయిన లింగం, మైసమ్మ(50) దంపతులు.మేడ్చల్ పట్టణ పరిధిలోని వినాయక్‌నగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. ఆదివారం లింగం మద్యం తాగి వచ్చి భార్యతో గొడవ పడి, దాడి చేశాడు. దీంతో మనస్తాపానికి గురైన మైసమ్మ ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. ఆమె కోసం కుటుంబ సభ్యులు వెతికినా ఫలితం లేకపోవడంతో సోమవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మరో ఘటనలో డబిల్‌పూర్ గ్రామానికి చెందిన మహిళ అదృశ్యమైంది. పందిరి సంధ్యరాణి(54) తన అత్త అయిన గౌరమ్మతో ఆదివారం గొడవ పడింది. దీంతో సంధ్యరాణిని భర్త పందిరి దుర్గా ప్రసాద్ కొట్టడంతో మనస్తాపానికి గురై ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. కుటుంబ సభ్యులు గ్రామ పరిసర ప్రాంతాలు, బంధువుల వద్దకు వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో సోమవారం మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

# తప్పని తిప్పలు..

- గృహజ్యోతి లబ్ధి కోసం ప్రజల ఆరాటం
- ప్రజా పాలనలో దరఖాస్తు ఇచ్చినా పొందని అర్హత
- ఆన్‌లైన్ కోసం సర్కిల్ కార్యాలయాల వద్ద జనం బారులు

**మల్కాజిగిరి,మార్చి11:** అధికారులు చేసిన తప్పిదాలకు జనం ఉచిత విద్యుత్ కోసం అష్టకష్టాలు పడుతున్నారు. జీరో బిల్లు రానివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలన్న అధికారుల సూచన మేరకు తెల్ల రేషన్ కార్డుదారులు సోమవారం మల్కాజిగిరి, అల్వాల్ సర్కిల్‌ల పరిధిలోని దరఖాస్తులు చేసుకునేందుకు సర్కిల్ కార్యాలయాల్లో బారులు తీరుతున్నారు. మల్కాజిగిరి సర్కిల్‌లోని ఆరు డివిజన్‌ల వారి కోసం సర్కిల్ కార్యాలయం, అల్వాల్ సర్కిల్ పరిధిలోని వార్డు కార్యాలయాలో కౌంటర్లు ఏర్పాటు చేశారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారిలో కొందరి పేర్లు ఎందుకు నమోదు చేయలేదని జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆధార్, విద్యుత్ తదితర నంబర్లు తప్పుగా నమోదు కావడంతో ఇబ్బందులు వస్తున్నాయని, వాటిని సరిచేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మల్కాజిగిరి సర్కిల్ డీసీ రాజు తెలిపారు.



మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో ఉచిత విద్యుత్ కోసం బారులు తీరిన దరఖాస్తు దారులు

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



కలెక్టరేట్ నిర్వహించిన ప్రజావాణిలో సమస్యలు తెలుసుకుంటున్న జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ

**మేడ్చల్ కలెక్టరేట్:** ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి ప్రజల నుంచి 77 అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**మల్కాజిగిరి సర్కిల్‌లో..**

**మల్కాజిగిరి:** ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరిస్తామని మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రాజు అన్నారు. సోమవారం మల్కాజిగిరి, అల్వాల్ సర్కిల్ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీ రాజు మాట్లాడుతూ డ్రైనేజీ, నీరు, టౌన్ ప్లానింగ్, టాక్స్, ఇంజజినీరింగ్, యూసీడీ, పారిశుధ్యం, పార్కుల అభివృద్ధి, అల్వాల్‌లో ప్రభుత్వ భూమి కబ్జా , చెరువుల్లో గుర్రపు డెక్క, కుక్కల బెడద, సీసీ రోడ్లు వేయాలని ఫిర్యాదులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో అల్వాల్ డీసీ శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్ శ్రవణ్ పాల్గొన్నారు.

**ప్రభుత్వస్థలాన్ని కాపాడాలి**

**కాప్రా:** కాప్రాడివిజన్ కాప్రా గ్రామపరిధి సర్వేనంబర్ 510లోని సుమారు 22 గుంటల ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, సదరు స్థలాన్ని ఎస్సీ, బీసీ భవనాలకు కేటాయించాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమంలో కాప్రాడివిజన్‌కు చెందిన గోగికార్ శివకుమార్, శ్రావణ్‌కుమార్ వినతి పత్రం ఇచ్చారు.

# ఘనంగా మల్లన్న జాతర

**శామీర్‌పేట, మార్చి 11:** అలియాబాద్‌లో మల్లికార్జునస్వామి జాతర సోమవారం ఘనంగా జరిగింది. మల్లికార్జునస్వామి కల్యాణం, అగ్నిగుండాలు తొక్కుట, బోనాల ఊరేగింపుతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా దాతల సహకారంతో స్వామివారికి పెద్దగొల్ల గుర్క రాములు, సురేశ్‌రెడ్డి కిరీటం, మీసాలు, పాదుకలు సమర్పించారు. మల్లికార్జున స్వామి జాతర సందర్భంగా అలియాబాద్, లాల్‌గడి మలక్‌పేట, జగ్గంగూడ, బాబాగూడ, పరిసర ప్రాంతాల ప్రజలు, భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు శ్రీనివాస్‌యాదవ్, అశోక్, మాజీ సర్పంచ్‌లు కుమార్‌యాదవ్, ఎల్లయ్య, రైతుబంధు మాజీ అధ్యక్షుడు కంటం కృష్ణారెడ్డి, వార్డు సభ్యులు, పెద్దగొల్ల గుర్క రాములు, సంఘం అధ్యక్షుడు చీర్ల రాములు, రాజు, గొల్లకురుమలు, భక్తులు పాల్గొన్నారు.



అగ్నిగుండాలు తొక్కుతున్న పూజారులు, శివసత్తులు

## భారతీయ సాంస్కృతిని కాపాడుకోవాలి

మల్కాజిగిరి, మార్చి 11: భారతీయ సాంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందని మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం మల్కాజిగిరి సర్కిల్ ఆనంద్‌బాగ్‌లోని బృందావన్ గార్డన్ హాల్‌లో జాతీయ వాయిద్య కళాకారుల 'స్వరరాగ సమ్మేళనం' కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఈటల రాజేందర్ హాజరయ్యారు. కార్యక్రమంలో కళాకారుల జాతీయ అధ్యక్షుడు చెన్నారావు, కార్పొరేటర్లు శ్రవణ్, సునీతయాదవ్, కళారత్న మోహన్‌కృష్ణ, దివ్యాజ్ఞశర్మ, నందిఅవార్డు గ్రహిత వినోద్ బాబు, హన్మంతరావు, శంకర్, ప్రీతం రామకృష్ణ, శ్రీనివాస్, పీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు

మేడ్చల్, మార్చి 11: బస్సు ఢీకొని ఒకరికి తీవ్రగాయాలైన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మునీరాబాద్ గ్రామంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం...నాగారం మున్సిపాలిటీలో నివాసం ఉండే వినోద్‌కుమార్(30) మేడ్చల్ మండలంలోని నూతనల్‌కల్ గ్రామంలోని ఓ కంపెనీలో పని చేస్తున్నాడు. ఆయన సోమవారం విధులకు బైక్‌పై వస్తుండగా మార్గమధ్యంలో మునీరాబాద్ వద్ద కిష్టాపూర్ నుంచి మునీరాబాద్ వైపు ఎదురుగా వస్తున్న ఓ పాఠశాల బస్సు అతి వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ఘటనలో వినోద్‌కుమార్‌కు తీవ్రగాయాలయ్యాయి. ఆయను 108లో చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్న ఎస్సై మురళీధర్ తెలిపారు.

**PUBLIC NOTICE**

**IN THE COURT OF Xth ADDL. CHIEF JUDGE : CITY CIVIL COURT AT HYDERABAD**

**A.S. No. 208 of 2023**

Between:
Mohammed Zaheeruddin
S/o. Mohammed Sirajuddin,
Age: 71 Years, Occ: Retd Govt.Employee,
R/o. 13-6-437/1/k Khaderbagh,
Mehdipatnam, Hyderabad
...Appellant/Plaintiff
And
B. Ram Mohan, S/o Veeramallu,
Aged: 47 Years, Business,
R/o. Plot No. 12, Balaji Hills,
Boduppal, Uppal, Hyderabad.
...Respondent/Defendant

Whereas aggrieved by the judgement and decree in O.S. No. 109 of 2017 passed by the Vth Senior Civil Judge, City Civil Court, Hyderabad, the Appellant/plaintiff had preferred the appeal in A.S.No. 208/2023. despite of summons and personal notices to your correct addresses Respondent/Defendant the same was returned unserved, as such the Hon'ble Court had directed to take Newspaper Publication for appearance. Therefore the respondent/defendant here in above mentioned hereby called upon to make his appearance in the above mentioned A.S.No.208/2023 in O.S. No.109/2017 on the file of Xth Chief Judge, City Civil Court, Hyderabad filed by appellant/plaintiff against you either in person or through you counsel on or before 20th March, 2024, lest the appeal will be proceeded ex parte.

**Sd/- Syed Naimullah,**
**SKM. Shareef**
Advocates.
# 103, Elite Heights, Asif Avenue,
Somajiguda, Hyderabad

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE CUM-FAMILY COURT : MALKAJGIRI AT ECIL DAMMAIGUDA**

**G.W.O.P.No.000059 OF 2019**

Between:
P. Shankar ...Petitioner
And
S. Ashwini Shankar ...Respondent

**NOTICE**

To,
S.Shiwini Shankar
W/o P.Shankar Paneer Selvam,
D/o. H.Srinivas Rao,
Aged about 32 Years,
Occ: Self Employed,
R/o. H.No.1-129, Annapurna Colony,
Beside Central Bank, Nacharam,
Mallapur, Hyderabad, T.S-500076

That the Petitioner filed the above G.W.O.P.No. 59 OF 2019 on the file of Family Court Judge, Medchal-Malkajgiri for seeking custody of minor child by name Kum. Laasya, Petitioner so many times sent Notices through Court and RPAD you are intentionally avoided to receive the said Notices, As per the order of the Hon ble court, We are hereby issue this Notice through this Publication, that the above case was posted for your appearance on 05-04-2024 at 10-30 AM., before the above said Hon'ble court by person or through your counsel duly instructed by you. Failing which the matter will be decided in your absence.

**//BY ORDER OF THE COURT//**

**Sd/- S.RAMACHANDRA REDDY**
**B.CHANDRA SHEKAR,** ADVOCATES
FLAT No. 201,
BEHIND BUSPASS COUNTER,
BHAVANI NAGAR, DILSUKHNAGAR,
HYDERABAD.
Cell.No.9849730109